నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, డిసెంబర్ 27: టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ డీడీహెచ్, రాంనగర్, నల్లకుంట, సీసీషరాఫ్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా శనివారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు డీడీహెచ్ ఫీడర్ పరిధిలోని దుర్గాబాయిదేశ్ ముఖ్ ఆసుపత్రి, విజ్ఞాన్‌పూరికాలనీ, వీఎస్టీ మెయిన్ రోడ్, ఎస్ఆర్టీ క్వార్టర్స్, దయానంద్‌నగర్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు రాంనగర్, నల్లకుంట ఫీడర్ల పరిధిలోని రాంనగర్, శ్రీనివాస టెక్స్‌టైల్స్, ఈసేవా, ప్రభుత్వ హైస్కూల్, నల్లకుంట, విజయా బ్యాంక్, భారతి ఇనిస్టిట్యూట్, తిలక్‌నగర్ రోడ్, ఫీవర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీసీ షరాఫ్ ఆసుపత్రి ఫీడర్ పరిధిలోని సీసీ షరాఫ్ ఆసుపత్రి, బుమనగల్లీ, రాంజేంద్రనగర్ కాలనీ, లింగంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురు పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం

మూసాపేట, డిసెంబర్ 27: బాలనగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం డివిజన్ నూతన అధ్యక్షుడిగా ఆకుల నరేందర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బలింగ్ రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పి.రాజు ముదిరాజ్, కోశాధికారిగా విజేందర్‌కుమార్ ముదిరాజ్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని ఎన్నికయ్యారు.

ఘనంగా అయ్యప్ప పడి పూజ

- పూజకు హాజరైన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మారావు..

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, ముఠా గోపాల్ తదితరులు

సికింద్రాబాద్, డిసెంబర్ 27: సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మోండా మార్కెట్‌లోని టకార బస్తీ నివాసం వద్ద అయ్యప్ప పడిపూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప భక్తులు తరలి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మికత ఉట్టి పడేలా ప్రత్యేక అలంకరణతో రూపుదిద్దుకున్న మహా పడి వద్ద భజనలు, వివిధ వేషధారణలతోపాటు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పూల్లో భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెస్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు కేపీవివేకానంద్, ముఠా గోపాల్, నేతలు ఎర్రోళ్ళ శ్రీనివాస్, తలసాని సాయికిరణ్, జైసింహ కార్పొరేటర్లు ప్రసన్నలక్ష్మి, శైలజ, సునీత హాజరై పూజలు నిర్వహించారు. యువ నేతలు కిషోర్‌కుమార్, కిరణ్‌కుమార్, త్రినేత్రగౌడ్ పాల్గొన్నారు.

అంజయ్య సేవలు చిరస్మరణీయం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



డాక్టర్ అంజయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 27: సంఘ సేవకుడు డాక్టర్ అంజయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ సాయిబాబా మందిరం మేనేజింగ్ ట్రస్టీ చైర్మన్ మండలపు గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయం వద్ద దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఎం.అంజయ్య మూడో వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ రచనశ్రీ హాజరై అంజయ్య విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మరాజా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు నర్సింహ, ప్రధాన కార్యదర్శి పూజల్లి రాజశేఖర్, హరినాథ్, చుక్కన్న, యాదగిరి, చంద్రమోహన్, కిషన్, బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, చైన్ల మధు, బీజేపీ నాయకుడు పుసరాజు, ఉమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

బల్కంపేట చందూలాల్ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగింది. గురుస్వామి వేదాటి నాగేందర్ నేతృత్వంలో జరిగిన విశేష పూజలకు స్వాములు అశేష సంఖ్యలో తరలి వచ్చారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు తలసాని సాయికిరణ్‌యాదవ్ స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు సంతోష్ మణికుమార్, వనం శ్రీనివాస్ (గురుస్వామి), కట్టా బలరాం, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు. – అమీర్‌పేట్, డిసెంబర్ 27:

దివ్యాంగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సు

అంబర్‌పేట: స్కిల్ ఇండియా ప్రోగ్రాం కింద రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జాబ్‌ప్లేస్‌మెంట్‌తో కూడిన ఉచిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సును అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రంజిత్‌కౌర్ తెలిపారు. కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, ఐటీ–ఐటీఈఎస్, బీపీఓ–వాయిస్ అండ్ నాన్ వాయిస్ డొమెన్, నాన్ డొమెన్, ఎంఎస్ ఆఫీస్, టైపింగ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్‌లో రెండు నెలల శిక్షణ ఉంటుందన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులై, 18 నుంచి 35 ఏండ్ల వారు అర్హులని చెప్పారు. శివంరోడ్డులోని ఎల్‌జేమార్కెట్ కాంప్లెక్స్ కార్యాలయంలో గానీ 92463 76667, 91000 06993, 86393 88102లలో సంప్రదించాలని సూచించారు.

దేశానికి ఎనలేని సేవలందించారు

నరగ కేంద్ర గ్రంథాలయంలో దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్, కార్యదర్శి, తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 27: దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని నరగ కేంద్ర గ్రంథాలయ చైర్మన్ కేసి రెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో మన్మోహన్ సింగ్ సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యదర్శి పద్మజతో కలిసి నివాళులర్పించారు. మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థికవేత్త అని తెలంగాణ అడ్వికేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మన్మోహన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బొల్లారం: ప్రముఖ ఆర్థికవేత్త, దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి తీరనిలోటు అని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లి చౌరస్తా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మన్మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మన్మోహన్‌సింగ్ గొప్ప ఆర్థిక సంస్కర్త

చిక్కడపల్లి, డిసెంబర్ 27: గొప్ప అర్థిక సంస్కర్త, దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల ఆయన సంపతాపం ప్రకటించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మన్మోహన్ దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో, జీడీపీ వృద్ధి చెందడానికి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దాదాపు దశాబ్దకాలం పాటు దేశ ప్రధానిగా సుదీర్ఘ సేవలు అందించి తనదైన ముద్రవేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ, భారత్‌ను గ్లోబల్ మార్కెట్‌లోకి చేర్చడంలో సఫలీకృతుడైన ఆర్థికరంగ మేధావి అని పేర్కొన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్ నివాళులర్పించారు.

బేగంపేట్: దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని కాంగ్రెస్ నాయకులు త్రికాల మనోజ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శుక్రవారం రాణిగంజ్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి శుక్రవారం బన్సీలాల్‌పేట్‌లో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల వారు సంతాపం తెలిపారు.

దివంగత ప్రధాని మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం

సికింద్రాబాద్, డిసెంబర్ 27: దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక సంస్కరణల విలక్షణ నేతగా, నిబద్ధతతో వ్యవహరించిన మహోన్నత వ్యక్తిగా మన్మోహన్‌సింగ్ భారత చరిత్రలో నిలుస్తారని పద్మారావుగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమ సందర్భంగా ప్రజల ఆకాంక్షలను గుర్తించి తన మద్దతును తెలిపిన మన్మోహన్ మరణం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

జేబీ రాజుకు జనబాంధవ పురస్కారం

డాక్టర్ జేబీ రాజుకు పురస్కారాన్ని అందజేస్తున్న పలు సంస్థల ప్రముఖులు

రవీంద్రభారతి, డిసెంబర్ 27 తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ శ్రుతిలయ ఫౌండేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ ఆర్గనైజేషన్ అభినందనలతో ప్రముఖ అంబేద్కర్‌వాది డాక్టర్ జేబీ రాజు అమృతోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి జే గీతారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పలువురు దళిత నేతలు విచ్చేసి డాక్టర్ జేబీ రాజుకు జనబాంధవ పురస్కారంతో జేబీ రాజు దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం జేబీ రాజు పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సభకు ముందు శ్రుతిలయ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి నవరస గాయని ఆమని బృందంచే సినీసుస్వరాల కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

కమ్మవారి సంక్రాంతి సంబురాలు

అమీర్‌పేట్, డిసెంబర్ 27: కమ్మవారి సంక్రాంతి సంబురాలు ఈనెల 29వ తేదీ ఆదివారం సనత్‌నగర్ మోడల్‌కాలనీ కమ్యూనిటీ హాలులో (మెట్రో పిల్లర్ 990) జరుగనున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలను వేడుకల నిర్వాహకులు కొత్తపల్లి మధుసూదన్‌రావు, దండా బుచ్చిబాబు, మైనేని ప్రసాద్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సంప్రదాయబద్ధంగా జరిగే సంక్రాంతి పండుగ విశిష్టతను భావితరాలను సవివరంగా తెలియజెప్పాలనే ఉద్దేశంతో వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే వేడుకల్లో గంగిరెద్దుల విన్యాసాలు, అచ్చ తెలుగు ఆట పాటలు, రంగురంగుల రంగవల్లులు, అతిథుల ప్రసంగాలు, ముచ్చటైన వినోద కార్యక్రమాలతో పాటు కమ్మని తెలుగింటి భోజనాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యఅతిథిగా గూడూరు సత్యనరారాయణ, అతిథులుగా బోళ్ల రామకృష్ణ, శ్రీనివాస్ మూర్తి, టీటీడీ పాలక మండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి తదితరులు హాజరవుతారని తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

హయత్‌నగర్, డిసెంబర్ 27: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ పరిధిలోని విష్ణు నగర్ కాలనీలో సకినాల నరేశ్ కుమార్ (36), భార్య ప్రియాంక తల్లిదండ్రులతో కలిసి నివాసముంటున్నారు. పదేళ్ల క్రితం వివాహం కాగా కూతురు, కుమారుడు ఉన్నారు. ఉదయం 9.30 గంటలకు భార్య ప్రియాంక డ్యూటీకి వెళ్లేటప్పుడు నరేశ్ కుమార్ పక్కనే ఉన్న తన అమ్మ దుర్గమ్మ ఇంటికి వెళ్లాడు. 10.15 గంటలకు దుర్గమ్మ కోడలికి కాల్ చేసి నరేశ్ కుమార్ ఉరి వేసుకున్నాడని చెప్పగా వచ్చేసరికి వనస్థలిపురం గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని నిర్ధారించారు. నరేశ్ కొంతకాలంగా మెడికల్ ఫీల్డ్‌లో బిజినెస్ చేసేవాడు. దానిలో ఇన్వెస్ట్ చేయడం కోసం అప్పుగా చాలా డబ్బులు తీసుకొచ్చాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురైన నరేశ్ కుమార్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నాంపల్లి రెడ్‌హిల్స్ డివిజన్‌లో ఉన్న ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో రోగులకు నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఎంఐఎం నాయకులు ముక్రం అలీ సిద్ధికీ దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోగులతో ముచ్చటించారు. మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని సూచించారు.
– మెహిదీపట్నం, డిసెంబర్ 27

మేడ్చల్‌లో మహిళ అదృశ్యం

బినితాదేవి

మేడ్చల్, డిసెంబర్ 27: మేడ్చల్ పట్టణంలో మహిళ అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేపాల్ దేశానికి చెందిన బినితాదేవి గత కొన్నేండ్లుగా మేడ్చల్ ఐడీఏ ప్రాంతంలోని బిస్కెట్ కంపెనీలో కార్మికురాలిగా పనిచేస్తున్నది. ఈనెల 26న ఉదయం 7.30 గంటలకు కంపెనీకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన అమె భర్త చంద్రబహుదూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ఇంట్లో గొడవ పడి..

పారిజాత(ఫైల్)

హయత్‌నగర్, డిసెంబర్ 27: భర్తతో గొడవ పడి మహిళ అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్‌నగర్ పరిధిలోని నందిహిల్స్ కాలనీలో బద్దుల పారిజాత, భర్త సతీశ్, పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. ఉదయం పారిజాత ఇంట్లో గొడవపడి బయటికి వెళ్లింది. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా దొరకలేదు. భర్త ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేఆర్‌నగర్‌లో యువతి

భానుప్రియ

జవహర్‌నగర్, డిసెంబర్ 27: పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బీజేఆర్ నగర్‌లో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేఆర్‌నగర్‌లో బులుసు కురుమూర్తి, పార్వతమ్మ దంపతులు కుమార్తె భానుప్రియతో కలిసి నివసిస్తున్నారు. భానుప్రియ(18) ఈనెల 26న పనికోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

నిరసన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, నాయకులు

చిక్కడపల్లి, డిసెంబర్ 27: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్ డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్‌లో 75వ రాజ్యాంగ దినం సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ భారత పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించారని మండిపడ్డారు. అమిత్ షా మాటల్లో అహంకారంతోపాటు మనువాద దృక్కోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. అమిత్ షా వాఖ్యలను ప్రధాని నరేంద్ర మోదీ ఖండించక పోగా సమర్థించే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కూరపాటి రమేశ్, సోమన్న, కుమారస్వామి, కుమారస్వామి, మల్లేశ్, మోహన్, రాములు, సత్యనారాయణ, మహేందర్, మల్లయ్య, జగదీశ్వరచారి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కార్వాన్, డిసెంబర్ 27 : కార్వాన్ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని జియాగుడా, కార్వాన్, గుడిమల్కాపూర్ డివిజన్లలో ఆయన శుక్రవారం పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్వాన్‌లోని ప్రజలకు ఇబ్బందులు ఎదురుకాకుండా వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మంచినీరు. సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, వీడీసీసీ రోడ్లు తదితర సౌఖర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎంఐఎం నాయకులు ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్‌ను ఘనంగా సన్మానించారు.

బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించిన సర్పంచులు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచుల సంఘం కమిటీ నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 27 : తెలంగాణ అంతటా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో ఉన్న బాపూఘాట్‌లో గాంధీ విగ్రహానికి తెలంగాణ సర్పంచు సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిల్లులను ఇప్పిస్తామని చెప్పి, సంవత్సరం గడిచినా ఆ మాటే మ ఆట్లాడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని అన్నారు. ఉపాధ్యక్షుడు గుండి మధుసూదన్‌రెడ్డి, మాట్ల మధు, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కోశాధికారి పూడూరి నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు నెమలి సుభాష్‌గౌడ్, మెడబోయిన గణేష్ ముదిరాజ్, కార్యదర్శులు కేశ బోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ.20 వేలకు పెంచాలి

మాట్లాడుతున్న బీసీ జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ, డిసెంబర్ 27: మారుతున్న కాలానికి అనుగుణం గా ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.20 వేల కు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షు డు గుజ్జ స త్యం డి మాండ్ చేశా రు. శుక్రవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణతో కలిసి గుజ్జ సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల రూ.4,500 కోట్ల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌లను రూ.20 వేలకు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు కొన్నేండ్లుగా ఫీజులు చెల్లించడంలేదని అన్నారు. రాష్ట్రంలో 16 లక్ష ల మంది ఫీజులు కట్టలేక, విద్యకు దూరమవుతున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే జనవరి 3న చలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, **Mr.Manish Kumar**, this notice is hereby given to the general public that my client is the owner of the Flat No.202 with 1000 sft., plinth area including common areas in second floor of the building named as Meher Apartment with a car parking space admeasuring 100 sft., together with undivided share of land admeasuring 21 Sq.Yds out of 315 Sq.Yds constructed on Premises bearing No.1-10-233/1/1 situated at Brahmanawadi, Begumpet, Hyderabad; having acquired the same vide Registered Sale Deed bearing document No.418 of 1999 dated 17.05.1999 from Mrs. Sardarunnisa Begum rep.by their General Power of Attorney holder Mr.Habeeb Hussain Hashmi and M/s.Sri Hashmi Constructions rep. by its Partner Mr.Habeeb Hussain Hashmi.

It is informed to the general public that, my client has lost/misplaced the original title document of the property i.e Registered Sale Deed bearing document No.418 of 1999 dated 17.05.1999 and the same is not available in original with my client. It is further informed that, my client has given a petition to the Marredpally Police Station stating that his original title document is lost and SHO, Marredpally Police Station has given a Non Traceable Certificate vide Proc.No.1520151020819 dated 02.08.2019 stating that even after best possible efforts from their side, the original document could not be traced.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Date: 27.12.2024

Sd/- **SRIRAM REGANI**
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code # 500003. **Contact: 9849781090**